# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**వెల్దుర్తి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో వెంకటలక్ష్మీ నర్సమ్మ, తహశీల్దార్ తులసీరామ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో సమస్యలు ఉన్నట్లయితే ఎంపీడీవోకు తెలపాలన్నారు. తద్వారా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులతో పాటు పలువురు గైర్హాజరైనప్పటికీ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నూతన ప్రభుత్వం ఏర్పడటంతో సమస్యలు ఎంపీపీకి విన్నవించినప్పటికీ ప్రభుత్వం చొరవతో కొన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవో

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కు టీఎన్జీవో సంఘం నాయకులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సర నూతన డైరీ ముద్రణ కోసం కలెక్టర్‌తో నాయకులు చర్చించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎండి జావిద్‌అలీ, కార్యదర్శి వి రవి, అసోసియేషన్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, కోశాధికారి శ్రీనివాస్, కేంద్రసంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా గౌస్ హష్మీ, భాస్కర్ షకీల్ పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసి టిఎన్జీవో సంఘం నాయకులు



మంత్రి, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఘనస్వాగతం

**బెజ్జంకి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకరగౌడ్, మానకొండూరు ఎమ్మెల్యే డా॥ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలు పదవి చేపట్టిన మొదటి సారిగా కరీంనగర్ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుఉలు మండల పరిధిలోని రేగులపల్లి, బెజ్జంకి క్రాసింగ్ వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీనాయకులు ఒగ్గు దామోదర్, ముక్కిస రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రవి, వెంకటేశ్వరరావు, పోచయ్య, ప్రవీణ్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్‌టిఐ ఏసీబీ అధికారుల ఫోన్ నంబర్లతో బోర్డులు ఏర్పాటు చేయాలి



జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి ప్రభుత్వకార్యాలయంలో ఆర్‌టిఐతోపాటు ఏసీబీ అధికారుల ఫోన్‌నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని సీసీఆర్ జిల్లా అధ్యక్షులు గుండ్ల శివచంద్రం, మీడియా రాష్ట్ర కో-ఆర్డినేట్ సాజిద్ కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి పలు డిమాండ్లతోకూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారదర్శక పాలన కోసం సీసీఆర్ సంస్థ పాటుపడుతుందన్నారు. సీసీఆర్ జాతీయ కమిటీ అదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ అధికారుల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలన్నారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయడానికి ఏసీబీ అధికారుల నంబర్లతో బోర్డులు ఏర్పాటు చేయాల న్నారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వెంటనే స్పందించి ఏసీబీ అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన బోర్డులు ఏర్పాటుచేయాలని అధికారులను అదేశించినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో సీసీఆర్ సభ్యులు శివ, ఫారూఖ్‌అలీ, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగంపై ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

**మెదక్ అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంఎల్ఎస్ పాయింట్‌లో నిధులు దుర్వినియోగం చేసినందుకు ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మెదక్ మండలంలోని ఎంఎల్ఎస్ కేంద్రంలో బియ్యం సరఫరాలో అక్రమాలు జరిగాయని, దాదాపు 5,85,67,880 రూపాయల నిధులు దుర్వినియోగం జరిగిందని, ఎంఎల్ఎస్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నర్సింలు, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న చిన్నగల్ల శ్రీనివాస్‌లను సస్పెండ్ చేసి, వారి మీద క్రిమినల్ కేసు నమోదు చేశామని తెలిపారు.

## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో అభివృద్ధి పనులపై నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల ప్రగతి సమీక్షా నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడి అనంతరం దశాబ్ది కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా తొమ్మిది వేల కోట్ల రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్పూర్తితో పనిచేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యానికి తావివ్వకూడదని సూచించారు. ప్రధానంగా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటీ పారుదల, విద్యుత్ రేవేన్యూ, వ్యవసాయం తదితర శాఖల అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసూకుంటూ అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని ఆదేశించారు. పెండిగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, నిధుల కోరత ఉంటే తనను సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ ద్వారా నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం కేంద్రమైన పటాన్‌చెరులోని వ్యవసాయ మార్కెట్ యార్డును విస్తరిస్తున్నామని యార్డ్ సమీపంలో గల రైల్వే శాఖకు సంబంధించిన 20 ఎకరాల భూమిని మార్కెట్ యార్డుకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్ ఎంపీపీలో సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, దేవానందం, ప్రవీణ, విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీలు సుప్రజా వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీలు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# ప్రజాస్వామ్యబద్దంగా అధికారంకి వచ్చిన కాంగ్రెస్

**మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో ప్రజలు మార్పుకోరుకున్నారని అందులో భాగంగానే పూర్తి మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం మార్నింగ్ వాక్ చేసి ప్రజా సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయిన బిజెపినాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని మాట్లాడం పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థం, పర్థం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 10 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని రాజాసింగ్ మాట్లాడడం ఏమైనా జోస్యం తెలుసా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగదని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యంగా మెజార్టీ వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షలు చేస్తున్న వ్యాఖ్యాలను సభ్యసమాజం అసహ్యించుకుంటుందని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కుట్ర చేస్తున్నారా ఇది సమాజం సహించదన్నారు. ప్రభుత్వం మార్పు జరిగిందని ప్రభుత్వ విధానంలో కూడా ప్రజల అభిప్రాయం మేరకు ప్రభుత్వం నడుస్తుందన్నారు. సలహాలు, సూచనలు ఇవ్వలికానీ లేని పోని మాటలు మాట్లాడొద్దన్నారు. ఎంఐఎం సీనియర్ ఎమ్మెల్యే కాబట్టే అతన్ని ప్రొటం స్పీకర్‌గా నియమించారేతప్ప మతపరంగా చూడొద్దన్నారు. ప్రతిపక్షాలు, ప్రజలు స్వేచ్ఛగా వచ్చి సమస్యలను విన్నవించుకోవాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు తూంకుంట నర్సారెడ్డి, పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.ఇమామ్(అత్తు), సీపీఐ జిల్లా కార్యదరి ్శ మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో మార్నింగ్ వాకింగ్ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో ఎస్‌హెచ్‌జి రుణాల టార్గెట్ 743.68 కోట్లకు గానూ 599.57 కోట్ల రుణాలు మంజూరు చేశారని..మండలాల వారిగా ఇచ్చిన టార్గెట్ ఈ నెల చివరి వారం వరకు సంబంధిత అధికారులు మిగతా టార్గెట్‌ను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లాలోని ఎంపిడిఓలు,ఎంపివోలు, ఎపీఓలు, ఎపిఎంలు, మున్సిపల్, ప్రభుత్వ, ప్రైవేటు గ్రామీణ బ్యాంక్ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మాద్వారా ఎస్‌హెచ్‌జి రుణాల టార్గెట్ 49.65 కోట్లకు గానూ ఎక్కువ మొత్తంలో టార్గెట్‌ను 61.31 కోట్లు పూర్తి చేసినందుకు అధికారులను అభినందించారు. వీధి వ్యాపారుల రుణాలను రెండవ, మూడవ లింకేజ్ రుణాలు నెలాఖారులోగా పూర్తి చేయాలన్నారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర, గర్ గర్ కిసాన్ క్రెడిట్ కార్డు అభియాన్ పై బ్యాంకర్ల ద్వారా అన్ని గ్రామాల్లో కిసాన్ క్రెడిట్ కార్డు, పిఎంజెడివై, కెసిసి, పాడిపరిశ్రమ, మత్స్యకారులకు అందించే రుణాలపై తెలిపి రుణాలు తీసుకునే విధంగా రైతులను ప్రేరేపించాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకుల ద్వారా సురక్ష జీవన్ జ్యోతి బీమా పథకాలు, ఎపివై పింఛన్లు పథకాలను వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో వచ్చే వానకాలం నాటికి హరితహారం కార్యక్రమానికి సంబంధించి నర్సరీలలో మొక్కల పెంపకం జరపాలని ఎంపిడిఓలు, ఎపివోలు, ఎంపివోలను అదేశించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో భాగంగా కూలీలసేకరణ శాతం రాష్ట్రంలోనే జిల్లా కింది వరుసలో ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. కూలీల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. జిల్లాలో కొత్తగా ఫాం-పాండ్, ఫిష్-ఫాండ్‌లను ఏర్పాటు చేయడానికి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెలలో మండలానికి 5 చొప్పున పూర్తి చేయాలన్నారు. జిల్లాలో తోటల పెంపకం ప్రక్రియ సంవత్సర లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. సమావేశంలో డిఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, ఎల్డీఎం సత్యజిత్, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ దేవకిదేవి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

# ప్రజలతో పోలీసులు మమేకమవ్వాలి

**-జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ప్రజలతో పోలీసులు మమేకమౌతూ, క్రమ శిక్షణతో ముందుకు సాగుతూ ప్రజల్లో పోలీసుల పట్ల ఇమేజ్ పెంచే విధంగా విధులను నిర్వహించాలని జిల్ల ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీసు ధర్బార్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసుల ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుని, ప్రజలతో కమిలి మెలసి ఉండాలన్నారు. తమ శాఖ ప్రతిష్ట పెరిగేలా తమ వంతు కృషి చేయాలని పోలీసులకు సూచించారు. సాయుధ దళాల సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది శ్రేయస్సుకు రౌండ్ ద క్లాక్ అందుబాటులో ఉంటానన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారంలో భాగంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు, ఎస్కార్ట్ సిబ్బందికి జైలు వద్ద వేయిటింగ్ హాల్ ఏర్పాటు, బిడ టీం కోం నూతన వాహనం మంజూరు, క్విక్ రియాక్షన్ టీంకు కొత్త యూనీఫాం, షూస్, ఫుల్ ట్రావెల్లింగ్ అలవెన్సులు, సూపర్ మార్కెట్ తరహాలో కాంటీన్ ఆధునీకరణ, ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి రివార్డులు, పథకాలు అందించడం జరుగుతుందన్నారు.

సిబ్బందిలో మానసిక ఉల్లాసానికి స్పోర్ట్ మీట్, శారీరకంగా దృడంగా ఉన్న వారికి విఐపి పర్సనల్ సెక్యూరిటీ అధికారిగా అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. పియస్‌ఓగా విధులు నిర్వహించే అధికారి ఎల్లవేళలా విపి కార్డు, యూనీఫార్మ్ అలవెన్సు, ఐడి కార్డులు అందించే విధంగా చూస్తామన్నారు. కార్య క్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ పి అశోక్, అడ్మిని స్ట్రేటివ్ అధికాకి ఇ కళ్యాణి, ఎఆర్ డిఎస్‌పి జనార్ధన్, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శివలింగం, ఐటి సెల్ ఇన్స్‌పెక్టర్ విజయ్ కృష్ణ, ఆర్‌ఐలు రాజశేఖర్‌రెడ్డి, రామారావు, హన్మిరెడ్డి, ఆర్‌యస్‌ఐలు డిపిఓ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15న రౌడీ షీటర్లతో రౌడీ మేళా

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తేదీన జిల్లాలో గల రౌడీ షీటర్లతో రౌడీ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలో గల రౌడీ షీటర్లతో ఉదయం 10 గంటలకు సంగారెడ్డిలోని పోలీసు కళ్యాణ మండలంలో రౌడీ మేళాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో గల రౌడీ షీటర్లు విధిగా మేళాలో పాల్గొనాలని వివరించారు. ఎపిపియంనందున్న నియమ నిబంధనలకు లోబడి వారి జీవన విధానాన్ని కొనసాగిస్తారో వారి యొక్క హిస్టరీ షీట్‌ను తొలగించడం జరుగుతుందని ఎస్‌పి రూపేష్ చెన్నూరి రౌడీ షీటర్లకు సూచించారు.

# బిఆర్‌ఎస్, బిజెపి తోడు దొంగలు

**రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్**

**హుస్నాబాద్, డిసెంబరు 13,ప్రభాతవార్త** బిఆర్‌ఎస్, బిజెపిలు తోడు దొంగలు అని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మార్నింగ్ వాక్‌లో ఆయన బస్టాండ్‌తో పాటు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసిని గాలికి వొదిలేసిందన్నారు. ఆర్టీసిని బలోపేతం చేసేందుకు హుస్నాబాద్ బస్ డిపోలో మరికొన్ని బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొడతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వారం రోజులు కాకముందే ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలపై సభ్యసమాజం అసహ్యించుకుంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వంలో లోటు పాట్లను చూసి, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై వారు చేస్తున్న వ్యాఖ్యలను విరమించుకోకుంటే వారికి గట్టిగా సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. సంవత్సరంలోపు కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ రాజాసింగ్ జ్యోతిష్యం చెప్పుకునే వాడిలా వ్యవహరిస్తున్నారని ఎగతాళి చేశారు. కాంగ్రెస్ పార్టీలో గెలిసిన ఏ ఒక్క నాయకుడు కూడా పార్టీని వొదిలివెళ్లరని ధీమా వ్యక్తం చేశారు.



ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రావు

# ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే జమ చేయాలి

**టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పద్మారావు**

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** సగం నెల గడిచి పోతున్నా ఇప్పటివరకు జిల్లాలోని పలు ఎస్‌టీవో పరిధిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల నవంబర్ నెల వేతనాలు ఇంకా జమ కాలేదని, నెల అంతా పనిచేయించుకొని తరువాత నెల మొదటి తారీఖున వేతనాలు ఖచ్చితంగా వేయాల్సి ఉండగా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అప్రూవల్ అనే పేరుతో ఈ కుబేర్‌లో టోకెన్ అయిన బిల్లులు ఆపి జాప్యం చేయడం వల్ల ఉద్యోగుల వేతనాఆలు 10 నుండి 15 రోజులు ఆలస్యంగా జమ కావడం శోచనీయమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి కె. పద్మారావులు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వేతన జీవులైన ఉద్యోగులకు సమయానికి వేతనాలు అందకపోవడంతో హైస్ లోన్లు, పర్సనల్ లోన్ల ఈఎంఐలు, అద్దెలు, ఫీజులు కట్టడంతో పాటు నిత్యావసర సరుకుల కొనుగోలు చాలా ఇబ్బందికరంగా మారుతుందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం వేతనాల చెల్లింపుపై దృష్టి సారించి వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి కె. పద్మారావు, ఉపాధ్యక్షులు కె. అజయ్ కుమార్, ఎం.కవిత, కోశాధికారి రవీందర్‌రెడ్డి, కార్యదర్శులు సుధాకర్, భీమ్లానాయక్ తదితరులు ఉన్నారు.

**అంతర్ విశ్వవిద్యాలయ టోర్నమెంట్‌లో**

# విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ హుస్సేన్

**మెదక్ అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** ఈ నెల 9, 10వ తేదీల్లో హైదరాబాద్‌లోని గోల్కొండ ఆర్టినరి సెంటర్‌లోని మఖన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఉస్మానియా అంతర్ విశ్వవిద్యాలయ టోర్నమెంట్‌లో మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తేజ, కేతావత్ సంజు ఈ విజయం సాధించినట్లు తెలిపారు. తేజ లాంగ్‌జంప్ 6.60 మీటర్లు దూకి బంగారు పతకాన్ని, ట్రిపుల్ జంప్‌లో 13.45 మీటర్లు దూకి బంగారు పతకాన్ని, అలాగే జావెలిన్ త్రోలోనూ 44.87 మీటర్లు విసిరి వెండి పత కాన్ని సాధించి కళాశాల జయకేతనాన్ని ఎగురవేశాడు. ఒక విద్యార్థి మూడు పతకాలు సాధించడం కళాశాలకే కాకుండా విద్యార్థులకు స్పూర్తిదాయకం. బీఏ చదువుతున్న మరో విద్యార్థి కేతావత్ సంజు ఇదే టోర్నమెంట్‌లో 1500 మీరట్ల అథ్లెటిక్ విభాగంలో వెండి పతకాన్ని సాధించడం మరొక విజయం. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్, ఇంచార్జి ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు శరత్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్‌లు విజేతలను అభినందించారు.

## 17న సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

**మిరుదొడ్డి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ (బాలురు, బాలికలు) జిల్లా జట్ల ఎంపిక ఈనెల 17న ఆదివారం సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ ఓల్డ్ ఎంఐజీ(బిహెచ్‌ఈఎల్ రామచంద్ర పురం)లో మధ్యాహ్నం 3గంటలకుజరుగుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పీవీ రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.భైరయ్య తెలిపారు. ఎంపిక పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. 3 తాజా ఫోటోగ్రాఫ్‌తోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకరావాలన్నారు. ఎంపిక చేయబడిన క్రీడాకారులు 22 నుంచి 24 వరకు నిర్వహించే 69వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9440703038, 9704746511 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో రూ. 22 లక్షలు మోసపోయిన బాధితుడు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల చేతి లోకి రూ.22,88,980 నగదును అర్టీజీఎస్ ద్వారా బ్యాంకు ఖాతాలోకి పంపించిమోసపోయిన సంఘటన జిల్లా కేంద్రంలోని త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ బాధితుడికి ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటల్స్, రెస్టారెంట్ల రివ్యూ ఇస్తే డవ డబ్బులు ఇస్తామని మెసేజ్ పంపించినట్లు తెలిపారు. దానిని నమ్మిన బాధితుడు కొన్ని డబ్బులు పంపించినట్లు తెలిపారు. యూట్యూబ్‌లో ట్రేడింగ్ సబ్ క్రైబ్ చేసి డబ్బులు పెడితే ఎక్కువ మొత్తంలో వస్తాయని చెప్పగానే నమ్మిన బాధితుడు రూ. వెయ్యి పంపించినట్లు పేర్కొన్నారు. గంటలోపు రూ. 15 వందలు బాధితుడి ఖాతాలో జమ అయ్యాయని వివరించారు. అనంతరం రూ. 3వేలు పంపించగా గంటలోపు రూ.4 వేలు జమకాగా అశపడిన బాధితుడు రూ. లక్ష పంపించగా రూ. 1 లక్ష 50 వేలు జమ అయినట్లు వివరించారు. దీంతో పెద్దమొత్తంలో డబ్బులు వస్తాయని అశపడి సైబర్ నేరస్తుడు చెప్పిన విధంగా బాధితుడు రూ. 7 లక్షలు పంచారు. ట్రాన్ జక్షన్ సరిగా లేదని తిరిగి మళ్లీ డబ్బులు పంపించాలని సైబర్ నేరస్తుడు కోరగా నమ్మిన బాధితుడు రూ.6 లక్షల 30 వేలు పంపించారు. పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని అశ పడి మరో రూ. 7 లక్షలు మరో రూ. 2 లక్షల 50 వేలు ఇలా మొత్తం రూ. 22,88,980 నగదు అర్టీజీఎస్ ద్వారా సైబర్ నేరస్తుని బ్యాంకు ఖాతాలోకి పంపించారు. వెంటనే సైబర్ నేరస్తుడికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ అఫ్ వచ్చింది. వెంటనే బాధితుడు జాతీయ హెల్ప్ లైన్ నంబరు 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు.

## బిసిలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఎ.రాజేశ్వర్‌యాదవ్

సైఫాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి జనాభా ప్రాతిపదికన బిసిలకు ఉప ముఖ్యమంత్రి పదవి, మంత్రి పదవుల్లో 50 శాతం పదవులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎఐసిసి అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి వినతి పత్రాలు పంపించడం జరిగిందని చెప్పారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో ఏర్పడబోయే ఎమ్మెల్సీ, రాజ్యసభ స్థానాలలో, ఛైర్మన్, ఇతర పదవులలో కూడా బిసిలకు 50 శాతం ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బిసిని ఉప ముఖ్యమంత్రిగా నియమించేంతవరకు ఉద్యమిస్తామని, ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద, ఇందిరాపార్కు వద్ద ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రవికుమార్, ప్రవీణ్‌కుమార్, పూసల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అంజయ్య మృతి బిఆర్‌ఎస్‌కు తీరనిలోటు : పద్మారావు గౌడ్



అడ్డగుట్ట బిఆర్‌ఎస్ నేత అంజయ్య భౌతికాయానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు,కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 13 ప్రభాతవార్త: అడ్డగుట్ట బిఆర్‌ఎస్ నేత మృతి చెందడం పట్ల పార్టీకి తీరనిలోటు ఏర్పడిందని సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ.పద్మారావు గౌడ్ తెలిపారు. అడ్డగుట్ట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,బిఆర్‌ఎస్ నేత టీ.అంజయ్య 70 ఈ నెల 7వ తేదీ తార్నాక నుంచి అడ్డగుట్ట మెట్టుగూడ వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొట్టడంతో తీవ్రగాయాలపాలై సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పద్మారావు గౌడ్ అంజయ్య భౌతికాయానికి పుష్పగుచ్ఛం అందజేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుడి కుటుంబానికి లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న, గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు విజయ కుమారి,నక్క మల్లీశ్వరీ దేవీ, బిఆర్‌ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, పెండెం మనోహర్, మధు గౌడ్, పొన్నాల రాజు, అడ్డగుట్ట నాయకులు జి.మల్లేశ్, హంసరాజ్, ఆర్.మల్లేశ్ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రజాపతి శాస్త్రీయ సాంస్కృతిక ప్రదర్శనలు

నాంపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ నృత్యాలు కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిస్సీ, పేరిణి తదితర నాట్యప్రదర్శనలతోపాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలను వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ప్రజాపతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత నూలు ఫణీంద్రకుమార్ మీడియాకు తెలిపారు. తమ ట్రస్టు ద్వారా వర్ధమాన కళాకారులను ప్రోత్సహించడానికి వివిధ రాష్ట్రాలతోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి వేదికను అందించి ప్రతిభను చాటుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగం ఈ నెల 24న సుప్రసిద్ధ ఆధ్యాత్మిక దేవాలయం వరసిద్ధ వినాయక (కాణిపాకం), 25న శ్రీకాళహస్తి ఆలయాలలో నిర్వహించనున్న ప్రదర్శనలకు పైన పేర్కొన్న కళల ఔత్సాహిక కళాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సాంస్కృతిక నృత్యకళాప్రదర్శనల్లో పాల్గొనే కళాకారులకు ప్రశంసాపత్రాన్ని అందజేయనున్నట్లు వివరించారు. ఆయా కళాకారుల గురువులకు జ్ఞాపికలతోపాటు వెయ్యినూటపదహార్ల నగదు బహుమతులను అందజేయనున్నట్లు ఫణీంద్రకుమార్ వివరించారు.

## ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

**దళితబహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్**

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: జాతీయ స్థాయిలో ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని దళితబహుజన పార్టీ(డిబిపి) జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార చట్టాన్ని దేశవ్యాప్తంగా పటిష్టంగా అమలుచేయాలని, ఈ చట్టం కింద నమోదైన కేసుల్లో నిందితులకు 41సిఆర్‌పిసి కింద పోలీసుస్టేషన్‌లో బెయిల్ ఇచ్చే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, ఈ విషయంపై హోంశాఖ ద్వారా రాష్ట్ర డీజీపీలు, హైకోర్టు, జిల్లా కోర్టులకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుంచి 25శాతానికి పెంచుతూ పార్లమెంట్‌లో చట్టం చేయాలని, దేశంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేస్తున్న ఎస్సీలకు ఎస్సీ స్కాలర్‌లకు స్కాలర్‌షిప్ పిహెచ్‌డి గ్రాంట్ నిధులు విడుదల చేయాలని, గ్రాంట్‌ను కూడా పెంచి నిధులను తక్షణ రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడానికి కేంద్రం చర్యలు చేపట్టాలని, ఎస్సీ వర్గీకరణ చేయడానికి కేంద్ర కేబినెట్ ఆలోచనలను మానుకోవాలని, దళితులకు సామాజిక విచ్ఛిన్నం చేసే చర్యలు సరైంది కాదని, వర్గీకరణ అంశం దళిత జాతి అభివృద్ధికి ఉపయోగం కాదన్నారు. ప్రధాన పార్టీలకు రాజకీయాలకు ఉపయోగం పడుతుందే తప్ప, ఎస్సీల భవిష్యత్‌కు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఆర్టికల్ 341ను రాజ్యాంగంలో గట్టి పునాది వేసిన అంబేద్కర్ ఆశయాలకు విఘాతం కలిగించవద్దన్నారు.

## బస్తీలను పర్యటించి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం



లంకబస్తీలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త: వాటర్ వర్క్స్, జిహెచ్‌ఎంసి అధికారులతో బుధవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గాంధీనగర్ లంకబస్తీ లో పర్యటించారు. నల్లకుంట డివిజన్‌లోని ఫీవర్ ఆసుపత్రి వెనుకగల లంకబస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులతో కలిసి డ్రైనేజీ సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అవసరమైన చోట్ల తక్షణమే రిపేర్లు చేపట్టాలని, అసంపూర్తిగా వదివేసిన పనులను కూడా వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే నింబోలిఅడ్డాలోని కాచి బస్తీలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలేరు వెంకటేష్ పర్యటించారు. బస్తీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి షకీర్, డివిజన్ అధ్యక్షుడు భీష్మదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు అభినందనలు

నిజాంపేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ, గ్రామీణ అభివృద్ధి, స్త్రీలు, శిశు సంక్షేమ శాఖల మంత్రి దస్సరి అనసూయ (సీతక్క)ను వారి స్వగృ హంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మహిళా ఇంచార్జ్, అఖిల భారత మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శిగా పనిచేసిన తెలంగాణ ఉక్కు మహిళ సీతక్కను కలిసి శుభాకాంక్షలు తెలపడం చాలా సంతోషంగా ఉందని కొలను శ్రీనివా స్‌రెడ్డి తెలిపారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు సన్మానం



సైఫాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త: రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబుకు బుధవారం ఆదర్శనగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అపూర్వంగా పెద్ద ఎత్తున శుభాకాంక్షల పరంపర కొనసాగింది. శ్రీధర్‌బాబు రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం నుంచి వచ్చిన వందలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి బోకేలు అందించి, శాలువలతోసత్కరించారు. శుభాకాంక్షలతో, ప్రసంసలతో ముంచెత్తారు. మంథని నియోజక వర్గంలోని ఆనేక గ్రామాల నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కూడా పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, డిసెంబర్ 13 ప్రభాతవార్త: నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో జిహెచ్‌ఎంసి వాటర్ వర్క్స్ పలు విభాగాలకు చెందిన అధికారులతో ఆయన సమావేశమై ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై ఆరా తీశారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు, వంటి పలు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నూతనంగా మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ఇంజనీర్లు సుదర్శన్, ప్రభు,శశాంక్, సురేశ్, సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి, రవిందర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ



ఎమ్మెల్యే గాంధీని అభినందిస్తున్న అభిమానులు, పార్టీ శ్రేణులు

కూకట్‌పల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్‌రాజు నగర్ కాలనీకి చెందిన కాలనీ వాసులు, అభిమానులు బుధవారం శేరిలింగంపల్లి శాసన సభ్యులుగా మూడోసారి భారీ విజయంతో గెలుపొందిన అరికెపూడి గాంధీని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నామీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన శేరిలింగపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటాని అన్నారు. మరింత బాధ్యతగా శేరిలింగపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

## మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి చర్యలు

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల

నాచారం, డిసెంబర్ 13 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఉమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్ కాలనీలో నెలకొన్న భూగర్భడ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సూమారు. రూ. 17 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొదాసు లక్ష్మినారాయణ, కటర్ల భాస్కర్, రంగు మల్లికార్జున్ గౌడ్, వంగేటి సంజీవ రెడ్డి, బుసాని రఘు, నాగేందర్, ప్రవీణ్, సంపత్‌తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను పరామర్శించిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



తార్నాక, డిసెంబర్ 13 ప్రభాతవార్త: సోమాజిగూడ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శ్రీలత శోభన్‌రెడ్డి బుధవారం పరామర్శించి ఆయన ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్లతో వారు మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని కేసీఆర్ భగవంతుడి కృపతో త్వరగా కొలుకొని సమూజ సేవలోకి రావాలని ఆకాంక్షించారు.

## శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి చేయూత




వేతనాన్ని అందజేస్తున్న శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లిలోని శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి చేయూత అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగంని కోరారు. ఈ సందర్భంగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం నవంబర్ నెల వేతనాన్ని బుధవారం శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు చేతుల మీదుగా సత్యంశ్రీరంగం కార్యాలయంలో అందజేశారు.

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసిన ఉద్యమ నాయకులు**

తెలంగాణ ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను కూకట్‌పల్లికు చెందిన ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. శేరిలింగంపల్లిలో గల శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో బుధవారం ఉద్యమకారులైన దుంబల శ్రీనివాస్‌రెడ్డి, గుట్ట శంకర్ తదితరులు కలిశారు.

## శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో అన్నపూజోత్సవం

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పవిత్రమైన శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని అన్న అభిషేక మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఆలయం ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నేత్రపర్వంగా సాగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఉదయం ఏకవార రుద్రాభిషేకాలు, మహాన్యాసరుద్రాభిషేకాలు, ఆకాశదీప పూజ, కార్తీక పురాణ ప్రవచనాలు, భక్తులచే దీపారాధన, ప్రదోషపూజ, బిల్వార్చన, నివేదన, హారతి, మహామంత్రపుష్పం, భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. మహాన్యాసం ప్రారంభం అనంతరం బిల్వార్చన, అన్నపూజ, నివేదన, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయం ఈవో మాచర్ల దేవనాథం, ఆలయం అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గంధర్వ గాయకులు ఘంటసాల మాస్టారు 101వ జయంతి

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: శోభా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంధర్వ గాయకులు ఘంటసాల మాస్టారు 101వ జయంతి సందర్భంగా 'స్వరాభిషేకం' కార్యక్రమాన్ని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేం కట దీక్షితులు కళావేదికలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత్రి, మధురగాయని శోభారాణి వివరించారు. ముఖ్యఅతిథిగా సినీవిజ్ఞాన విశారద ఎస్వీ.రామారావు హాజరవుతారని, గాయనీ గాయకులు చింతలపాటి సురేష్, వేటూరి రమాదేవి, అనంతలక్ష్మి పాతూరి, అంబాళం శ్రీకాంత్, వివిఆర్కె.ఫణి, వెంకటేశ్వరరావు, దుర్గాసౌజన్య, ఆర్.లక్ష్మి, శ్యామల, మల్లాది శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ తదితరులు గానం చేస్తారన్నారు. సంస్థ సిల్వర్ జూబ్లీ జరుపుకుంటున్న సందర్భంగా 'గాయకుడొక్కడే నటదిగ్గజాలెందరో' పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు.

## సినీ యుగళ గీత విభావరి

చిక్కడపల్లి, డిసెంబరు 13 ప్రభాతవార్త: రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సినీ, భక్తి గీతాలు, ఆకాశవాణి, దూరదర్శన్ 'ఎ'గ్రేడ్ గాయకుడు, మధురగాయకమౌళి డాక్టర్ అమలాపురం కన్నారావును ఘనంగా సత్కరించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి. ఎం.వి.సుబ్బలక్ష్మి వివరించారు. 15న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూధన్‌రావు హాజరై సత్కరిస్తారని, దక్షిణమధ్యరైల్వే పూర్వ జనరల్ మేనేజర్ సి.రామకృష్ణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా 'ఘనాఘన గాయక' పేరుతో ఘంటసాల సినీ యుగళ గీత విభావరి కార్యక్రమంలో ఎం.వి.రమణకుమారి. ఎం.వి.సుబ్బలక్ష్మి సారధ్యంలో గాయనీ గాయకులు అంబాదాస్, మోహనకృష్ణ, చంద్రశేఖర్, వేణుగోపాలాచారి, కనక, సిహెచ్.లక్ష్మీమశాంతి, శైలజ, లలిత, గంటి రాజశ్రీ తదితరులు గానం చేస్తారన్నారు.

## మంత్రి డి.శ్రీధర్‌బాబు కలిసిన కేంద్ర టిఎన్‌జిఓ ఉద్యోగుల నాయకులు



అఫ్జల్‌గంజ్,డిసెంబర్13ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర నూతన ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును తెలంగాణ కేంద్ర సంఘం టిఎన్‌జిఓ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబును టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్,సత్యనారాయణగౌడ్,కోశాధికారి రామినేని శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా టిఎన్‌జిఓ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ, రంగారెడ్డిజిల్లా అధ్యక్షులులక్ష్మన్‌లు పలువురు కలిసి శాలువ కప్పి బోకె అందచేశారు.

## తలసీమియా రోగులకు రక్తదానం



బేగంబజార్,డిసెంబర్ 13ప్రభాతవార్త:తలసీమియా రోగులను ఆదుకునేందుకు ప్రతి ఒకరు మానవ దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎస్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త పిలుపు నిచ్చారు.కమల ఆసుపత్రి రిసెర్చ్‌సెంటర్ చికిత్స పొందుతున్న తలసీమియా రోగులకు పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసీమియా రోగులకు ప్రాణాలను కొట్టుమిట్టాడుతున్న వారికి రక్త దానం చేయడం ద్వారా వారి ప్రాణాలను నిలిపిన వారమవుతామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్‌జైన్,తెలంగాణ భజరంగ్‌సేనా మహిళా అధ్యక్షురాలు రంజనీ శ్రీరామోజ్,ప్రధాన కార్యదర్శి సూర్యశుక్లా,మనోజ్‌మోగాలగిడి,నరేష్ పాల్గొన్నారు.

## మృతుడి బంధువులకు ఎల్‌ఓసి ఇచ్చిన ఎమ్మెల్యే



ఆసుపత్రి ఫీజు చెల్లించలేని వారికి ఎల్ఓసి లెటర్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఎల్ఓసి ఇచ్చారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీకి చెందిన కెఎల్.కుమార్ నాయుడు తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆసుపత్రిలో బిల్ కట్టలేక అవస్థలు పడుతున్న ఆయన కుటుంబ సభ్యులు స్థానిక కౌన్సిలర్లు వసంత్‌కుమార్ చౌహాన్, హైమాంజలిలను కలిశారు. కౌన్సిలర్లు వీరి దుస్థితిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మృతుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లెటర్ ఇచ్చి, నిమ్స్ ఆసుపత్రి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, మృతదేహంను కుటుంబ సభ్యులకు అప్పగించాని సూచించారు. ఈ సహాయం చేసిన ప్రకాశ్‌గౌడ్‌కు జీవితాంతం ఋణపడి ఉంటామని కుమార్ నాయకుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఓ పేద కుంటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వెంటనే స్పందించారని కౌన్సిలర్లు వసంత్ కుమార్, హైమాంజలిలు పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులలో ఉంటే వెంటనే సహాయం చేయడం, ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించే గుణాలే వరుసగా నాలుగు మార్లు ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాయని కౌన్సిలర్లు తెలిపారు.

## కబ్జాలను అరికట్టాలి: సిపిఐ



అడిషనల్ కలెక్టర్ విజయేంద్రరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ సభ్యులు

నిజాంపేట్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : మేడ్చల్ మల్కాజగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రెవెన్యూ పరిధిలో కబ్జాదారులు బాహాటంగా విచ్చలవిడిగా వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని, పత్రికలు, ప్రతిపక్షాలు అధికారులకు వందలాది వినతిపత్రాలు సమర్పిస్తే కట్టడాలను ఎందుకు అరికట్టలేకపోతున్నారని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రతినిధి బృందం బుధవారం మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేంద్రరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించి అడగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలోనూ అన్ని మండలాల్లో వందలాది ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతున్నదని, స్వయంగా మునిసిపల్ చీఫ్ సెక్రటరీ అక్రమాలను గుర్తించి కూల్చివేయమంటే అధికారులు ఎందుకు కూల్చట్లేదని ప్రశ్నించారు. అదే విధంగా గాజులరామరంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 326, 307కు సంబంధించి దేవేందర్ నగర్, మిథిలానగర్, బాలయ్య బస్తీ, రావినారాయణరెడ్డి నగర్ మొత్తం అన్యాక్రాంతం అయ్యిందని, సర్వే నెంబర్ 12లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటితే కబ్జా చేసారని, సూరారంలో విశ్వకర్మకాలనీ భూములు కబ్జా గురవుతున్నాయని అన్నారు. జగద్గిరిగుట్టలో 348/1లో దేవాదాయ భూమి, రాజీవ్ గృహకల్ప, భూములు కబ్జాకు గురవుతున్నాయని వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేయాలని కోరారు. ఈ కబ్జాలపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, బాచుపల్లి కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్‌రావు, మండల కోశాధికారి సదానంద, ఏఐటీయూసి కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక నాయకులు కె.మహేష్, కె.నాగేశ్వర్‌లు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక పనులు పరిశీలించిన రేఖ యాదగిరి

నార్సింగి, డిసెంబర్ 13 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీలో నిర్మితమవుతున్న స్మశాన వాటిక పనులను బుధవారం చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పరిశీలించారు. మున్సిపల్ డిఇ నర్సిహ్మారాజు, ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శేఖర్‌లతో కలిసి రేఖ స్మశాన వాటిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పది కాలాల పాటు ఉపయోగపడేలా స్మశాన వాటికను నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. ఆధునిక పద్ధతుల్లో, అన్ని సౌకర్యాలతో, అహ్లాదకరమైన వాతావరణం ఉట్టి పడేలా స్మశాన వాటికను తయారు చేయాలని సూచించారు. దహన వాటికతో పాటు మృతుల బంధుగణం కూర్చునేందుకు, స్నానలు చేసేందుకు ఇలా అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా మంచినీరు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, స్మశాన వాటికలు, పార్కులు ఇలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, ప్రజల ఇబ్బందులు దూరం చేస్తున్నామని, ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రజల ఋణం తీర్చుకుంటున్నామని చైర్ పర్సన్ రేఖ యాదగిరి తెలిపారు.



గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీలో జరుగుతున్న స్మశాన వాటిక పనులు పరిశీలిస్తున్న నార్సింగి చైర్ పర్సన్ రేఖ యాదగిరి



ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రం అందచేస్తున్న సత్యనారాయణగౌడ్

## ఈవిఎంకు బయోమెట్రిక్ అనుసంధానం చేయాలి

**సదాశివపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్, బయోమెట్రిక్ అనుసంధానం చేయాలని బీసివై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి, ప్రముఖ న్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్ అన్నారు. ఈమేరకు భారత ఎన్నికల కమిషన్‌కు సత్యనారాయణగౌడ్ వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడే ప్రజా పరిపాలనలో భాగంగా నిర్వహించే ఎన్నికలను ఈవీఎం మెషిన్లకు ఆధార్ లింక్, బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానం చేసి ఎన్నికలు నిర్వహిస్తే పాలకుల ఎన్నికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత దక్కుతుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భారత ఎన్నికల కమిషన్ బయోమెట్రిక్‌కు తగు చర్యలు తీసుకోవాలని వినతిచేశారు. కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం, బీసీవై, జాతీయ బీసి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్‌ఎస్‌వి నేతలు



కవితను కలిసిన బిఆర్‌ఎస్‌వి జిల్లా నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను బుధవారం బిఆర్‌ఎస్‌వి జిల్లా నాయకులు అఖిల్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని, ప్రజా సమస్యల పోరాటినికి నిరంతరం పోరాడుతుందన్నారు. శాసనసభ ఎన్నికల్లో అధికారం దక్కకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదని, రెట్టింపు ఉత్సాహంతో రాబోయే ఎన్నికల్లో గెలుపు కోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో మహేష్, రమేష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి

**రాయపోల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రాయపోల్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు బాలికల, మహిళల రక్షణకున్న చట్టాలు, సైబర్‌నేరాల గురించి అడిషనల్ డీసీపీ ఎస్.మల్లారెడ్డి అవగాహన కల్పించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు జిల్లా పోలీస్ కమిషనర్ గారి ఆదేశనుసారం విద్యార్థులకు షీటీమ్ ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి ఈ సందర్భంగా అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్‌మాస్టర్ భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, గజ్వేల్ షీ టీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గ్రామ కార్యదర్శికి సిఎం చిత్రపటం అందజేత



గ్రామ కార్యదర్శికి సిఎం చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామంచ గ్రామంలో బుధవారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రాజు, దానబోయిన శంకర్, పల్లె ప్రవీణ్, జీకూరు సత్తయ్య, పేరబోయిన శ్రీను, పాల బాల్‌రెడ్డిల అధ్వర్యంలో గ్రామ కార్యదర్శికి సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్ర పటాన్ని బహుకరించారు కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పటాన్‌చెరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో 132 కేవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా జిన్నారం, బోంతపల్లి, దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ, గడ్డపోతరాం, ఎస్‌ఎస్ 1, ఎస్‌ఎస్ 2, నల్లపల్లి, కానుకుంటలో నేటి(గురువారం) ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు మేంటనేన్స్ కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని, గుమ్మడిదల ఏడీఈ శ్రీకాంత్ బోంతపల్లి, జిన్నారం ఏఈలు రవీందర్, రాజు తెలిపారు. వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్దశంకరంపేటలోని తపాలా శాఖ కార్యాలయం వద్ద మండల తపాలా శాఖ ఉద్యోగులు బీపీఎంలు సమ్మె చేపట్టారు. అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో అన్ని పోస్టాఫీసుల్లో ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ డాక్ సేవకులకు ఎనిమిది గంటల పని దినాన్ని, పింఛన్ సౌకర్యాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీపీఎంలు మాణయ్య, గంగారాం, నెహ్రూ, విజయ్, కృష్ణవేణి, ప్రశాంత్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి

**పాపన్నపేట, డిసెంబరు 13, ప్రభాతవార్త:** మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని పాపన్నపేట, టేక్మాల్ మండలాల గణిత ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్‌లో కలపడం వల్ల విద్య, ఉద్యోగ అవకాశాల్లో నష్టం జరిగిందన్నారు. 317 జిఓ ద్వారా 2021లో 600 మంది ఉపాధ్యాయులు ఇతర జిల్లాల నుంచి మెదక్ జిల్లాకు రావడంతో ఇక్కడి నిరుద్యోగులు వాటిని కోల్పోవాల్సి వచ్చిందని విచారం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యశాఖలో మల్టీ జోన్ 1 పరిధిలో ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల్లో ఉమ్మడి ఖమ్మం వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుంచి 150 మంది రావడంతో ఇక్కడి ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లిందన్నారు. విద్యలో మూడుతరాలముందున్న జిల్లాలతో మెదక్ జిల్లాను సిరిసిల్లజోన్‌లో కలపడం వల్ల వెనుకబడిన మెదక్ జిల్లా నిరుద్యోగులు, ఉద్యోగులు తరతరాలుగా నష్టపోతారని, అందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా చేసిన హామీ మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపిన తర్వాతే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇవ్వాలని వారు కోరారు.



మాట్లాడుతున్న రెండు మండలాల ఉపాధ్యాయులు

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, జిల్లా కార్యదర్శి సంజీవయ్య, మండల అధ్యక్షులు బాలరాజు, ఉపాధ్యాయులు కిషన్, శివ కుమార్, ప్రవీణ్, విక్రమ్‌గౌడ్, భవాని ప్రసాద్, శ్రీనివాస్, సిద్ధిరాములు, సుభాష్, భద్రయ్య, శ్యాం కుమార్, శివ, వినయ్‌కుమార్, చంద్రశేఖర్, నాగేంద్రశర్మ, రజిత, అర్చన, పద్మ, జ్యోతి, స్వప్న, జాకీర్, సుల్తానాలు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం

## పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడిగా చక్రధర్

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడిగా చక్రధర్, కార్యదర్శులుగా సవిత, మహిపాల్, గౌరవ అధ్యక్షులు వెంకట్రాములు, మహిళా అధ్యక్షురాలిగా స్వరూప, ఉపాధ్యక్షులుగా గీత, రాజాగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వినోద్, కోశాధికారిగా అజ్మత్, సహాయ కోశాధికారి అరవింద్‌లను ఎన్నుకున్నారు. నూతనకార్యవర్గానికి మండల ఎంపీడీవో రఫికున్నీసా, ఎంపీవో విఠల్ రెడ్డి ఇతర అధికారులు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని కార్యవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బంధంకొమ్ము కమాన్ నుండి అమీన్‌పూర్ గాంధీ విగ్రహం వరకు నిర్మించనున్న 150 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుమారు 7 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 150 ఫీట్ల రోడ్డు వాహనదారులకు, ప్రజలకు రవాణా సౌకర్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిజిలి రాజు, ఏఈ ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చౌటకూరి మైపాల్‌రెడ్డి, చౌటకూరి రామిరెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మె



నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** గ్రామీణ తపాల ఉద్యోగుల దేశావ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలో గ్రామీణ తపాల ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు 8 గంటల పని పెన్షన్‌తో పాటు అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ జిడిఎస్, ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్ బీమా రూ.5 లక్షలు, గ్రాట్యూటీ రూ.5లక్షలకు పెంచాలన్నారు. పేయిడ్ లీవులు 180 రోజల వరకు దాచుకొని నగదుగా మార్చుకొను సౌకర్యం కల్పించాలన్నారు. జిడిఎస్, వారి కుటుంబసభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కమలేష్‌చంద్ర కమిటీ చేసిన బంచింగ్ అమలుచేయాలని టార్గెట్స్, మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను నిలిపి వేయాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట సబ్ డివిజన్ గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మంధ అంజనేయులు, ఉపాధ్యక్షులు కె.నాంపల్లి, ప్రధాన కార్యదర్శి జి.శంకర్, ఉప ప్రధాన కార్యదర్శి ఎల్.తిరుపతిరెడ్డి, కోశాధికారి ఎన్నా నవల్లి ఎల్లయ్య, బాబు, రమేష్, కనకయ్య, ఇమాంబాయి, భార్గవి, మీన, శ్రీలత, శానూర్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

## షాట్‌పుట్ పోటీలో జైప్రకాష్‌కు గోల్డ్ మెడల్

**పటాన్‌చెరు, నవంబర్ 13, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం కిష్టారెడ్డి పెట్‌లోని సదాశివ ది స్కూల్ 8వ తరగతి విద్యార్థి జై ప్రకాష్ ప్రజాపతి షాట్‌పుట్ పోటీలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించారు. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డి పెట్ గ్రామ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ నివాసీ రాజేష్ కుమార్ ప్రజాపతి కుమారుడు జై ప్రకాష్ ప్రజాపతి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖేల్ ఉత్సవ్ 14 సంవత్సరాలోపు విద్యార్థులతో షాట్ పుట్ పోటీలు గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియం నిర్వహించిన పోటీలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సంపాదించుకున్న సందర్బంగా స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జై ప్రకాష్ నీ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే ప్రపంచ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ చైర్మన్ శివరావు, ప్రిన్సిపల్ సింత్ శిరీష, ఉపాధ్యాయులు దాలీ తదితరులున్నారు.



నేతాజీ నగర్ కాలనీ విద్యార్థి జై ప్రకాష్ అభినందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



రైతుకు ఎల్‌టీ లోన్ అందజేస్తున్న నాగులగారి మల్లేశంగౌడ్

## రైతుల అభివృద్ధికి సహకరిస్తా

**కిష్టాపూర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ నాగులగారి మల్లేశంగౌడ్**

**కొల్చారం, డిసెంబర్13 ప్రభాతవార్త:** రైతుల అభివృద్ధికి కిష్టాపూర్ ప్రాథమిక సహకార సంఘం ఎల్లప్పుడూ తన వంతు సహకారాన్ని అందిస్తుందని సహకార సంఘం చైర్మన్ నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. బుధవారం కిష్టాపూర్ గ్రామంలో రైతులకు మొదటిసారిగా ఎల్‌టీ లోన్ అందజేశారు. కిష్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఆమోదం మేరకు సహకార సంఘం నుండి ఎల్‌టి లోన్ డీసీసీబీ మంబోజిపల్లిబ్యాంక్ మేనేజర్ సౌజన్యంతో మొదటిసారిగా గ్రామానికి చెందిన చెందిన రైతు వడ్ల వెంకటేశంకు 5 లక్షల ఎల్‌టీ లోన్ అందజేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం చైర్మన్ నాగులగారి మల్లేశంగౌడ్ మాట్లాడుతూ కిష్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుండి రైతులకు క్రాప్ లోన్‌తో పాటు ఎల్‌టీ లోన్ ఇస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నామని, రైతులకు షిఫామ్స్, డైరీ ఫార్మ్స్, కోళ్లఫారం, బిజినెస్ లోన్స్, హౌసింగ్ లోన్స్ అందుబాటులో ఉన్నాయని, కిష్టాపూర్ పరిధిలోని సహకార సంఘం సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, సీఈవో నవీన్ కుమార్, డైరెక్టర్లు సత్యనారాయణ, శేఖర్, ప్రమీల, డాకాగౌడ్, ఆదులపల్లి శ్రీరాములు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్‌కి సన్మానం





మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

**దుబ్బాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ బదిలీపై వెలుతున్న సందర్బంగా ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇదే పాఠశాలకు కొత్తగా వచ్చిన ప్రధానోపాధ్యాయుడు రాజేందర్‌ను శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బదిలీపై వెలుతున్న జగదీశ్వర్, బదిలీపై భూంపల్లి పాఠశాలకు వచ్చిన రాజేందర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. గత 8 సంవత్సరాలుగా భూంపల్లి పాఠశాలకు జగదీశ్వర్ సారు మంచి ఉన్నతమైన విద్యాతో పాటు క్రమశిక్షణను విద్యార్థులకు నేర్పించారు. పాఠశాలను తన కుటుంబం లాగా బావించి విద్యార్థుల మంచి చెడులు అన్ని తెలుసుకుని పరిష్కరించేవాడన్నారు. పాఠశాలో మౌళిక వసతుల విషయంలో ప్రతి విషయాన్ని నా దృష్టికి తీసుకు వచ్చి సమస్యను పరిష్కరించేంత వారకు వదిలేవాడు కాదన్నారు. ఇలాంటి మంచి ఉపాధ్యాయుడు పాఠశాల నుండి వెల్లిపోవడం చాలా బాదగా ఉందన్నారు. అలాగే ఇప్పుడు వచ్చిన కొత్త ఉపాధ్యాయుడు పాఠశాలకు మంచి ఫలితాలు అందించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, పాఠశాల ఛైర్మన్ నర్సింలు, ఎంపిటిసి ఉమారానిబాలగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## విలువలతో కూడిన విద్యాబోధన అందించాలి



ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకురాలు సునీతా కన్నన్

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** విలువలతో కూడిన విద్యా బోధనను విద్యార్థులకు అందించాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకురాలు సునీతాకన్నన్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా బోధన సాగాలన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచి చదవించాలని, వందశాతం పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని, చదవడం, రాయడం నేర్పించాలన్నారు. విద్యా సంవత్సరం కాలమాణి ప్రకారం పరీక్షలను నిర్వహించాలని, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులపై ఇప్పటి నుండే దృష్టి సారించాలన్నారు. ఇన్నోవేషన్ మీట్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు, సాయితేజ, శివాజి, అభిరాంలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కింప్లెక్స్ హెచ్‌ఎం దీపిక, చేగుంట, వెల్దుర్తి, తూప్రాన్ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వేతనాలు వెంటనే జమ చేయాలి

**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అశోక్**

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** డిసెంబరు మాసం సగం గడిచిపోతున్నా ఎస్‌టిఓ పరిధిలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నవంబరు నెల వేతనాలు జయచేయకపోవడం విడ్డూరంగా ఉందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు విచారం వ్యక్తం చేశారు. నెలరోజులు పని చేయిం చుకుని నెల మొదటి తేదీన వేతనాలు అందించాల్సి ఉండగా ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అప్రూవల్ అనే పేరుతో ఈ కుబేర్‌లో టోకెన్ అయిన బిల్లులు ఆపి జాప్యం చేయడంతో ఉద్యోగుల వేతనాలు 10 నుంచి 15 రోజుల ఆలస్యంగా జమకావడం శోచనీయమన్నారు. సకాలంలో వేతనాలు అందక పర్సనల్ రుణాలు, ఈఎమ్‌ఐలు, ఇళ్ల అద్దెలు, ఫీజులు కట్టడం, నిత్యావసర సరుకుల కొనుగోలుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలచెల్లింపులో ప్రత్యేక చొరవ తీసుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షులు కె.అశోక్, ప్రధానకార్యదర్శి బి.సాయిలు, ఉపాధ్య క్షులు కాశీనాథ్, జాదవ్, ఎం సువర్ణ, కోశాధికారి పి శ్రీనివాస్‌రావు కోరారు.

## వేతనాలు వెంటనే చెల్లించాలి : టిపిటిఎఫ్

**సంగారెడ్డి మున్సిపాలిటి, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు డిసెంబరు నెల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్ డిమాండ్ చేశారు. డిసెంబరులో 13 రోజులు గడిచినా ఇప్పటివరకు వేతనాలు అందకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థికఇబ్బందులతో సతమతమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన మారినా వేతనాలు అందించే విధానం మారకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలోని ఒక ట్రెజరీ పరిధిలోని కొన్ని పాఠశాలలకు డిసెంబరు ఒకవ తారీఖు నాగే వేతనాలు జమ ఆయ్యాయని, కాని మరి కొన్ని పాఠశాలలకు ఇంత వరకు జీతాలు అందలేదన్నారు. ఇండ్ల లోన్లు, ఎడ్యూకేషన్ లోన్‌లు, పిల్లల స్కూల్ ఫీజులు, నిత్యావసర సరుకులు కొనేందుకు అవస్థలు పడాల్సివస్తోందన్నారు.

## 1వ తేదీన జీతాలు అందించాలి

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఉపాధ్యాయులకు, అధికారులకు ఒకటవ తేదిన జీతాలను అందించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ జీతాలపైన ఆదారపడి పనిచేసేవాళ్లు చాలమంది ఉన్నారని, బదిలి అయిన ఉపాధ్యాయులను వెంటనే పాఠశాల నుండి రిలివ్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## నేటి నుంచి ఆలయ వార్షికోత్సవాలు

**చిన్నశంకరంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధి చందంపేటలోని పెద్దమ్మతల్లి ఆలయ పంచమ వార్షికోత్సవాలను నేటి నుంచి ప్రారంభించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదిన గణపతి పూజ, అమ్మవారి ఊరేగింపు, 15న చండీ హోమం, కలశాల అభిషేకం, పెద్దమ్మతల్లి కళ్యాణం, 16 బోనాలు, బండ్ల ఊరేగింపు, అన్నదాన కార్యక్రమం, 17న అమ్మవారికి మహాపూజ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎంఎస్‌ఎన్ పరిశ్రమ చైర్మన్ సత్యనారాయణ రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు.

## 17న విశ్రాంతి ఉద్యోగుల సమావేశం

**నాగల్‌గిద్ద, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఈ నెల 17వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లో విశ్రాంత ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల విశ్రాంతి ఉద్యోగులు సకాలంలో హాజరు కావాలని నర్సింలు సూచించారు.

## మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

**కొల్చారం, డిసెంబర్ 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సభ్యులు పాశం శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి బాలమణి గత సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకురాలు సుహాసినిరెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశంగౌడ్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ దేవన్నగారి శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, కొంగోడ్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, కొల్చారం గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచి శ్రీశైలం, సంగాయిపేట మాజీ సర్పంచి బద్య నాయక్, వరిగుంతం సర్పంచి ఉమారాణి శ్రీకాంత్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాజు, రంగంపేట వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి సేవ ట్రస్టు నిర్వహించిన సిద్దిపేట జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మిరుదొడ్డికిచెందిన ఎంపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థి కె.శ్రావణి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన సందర్భంగా శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామచంద్రం ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. అలాగే వ్యాసరచనలో ప్రతిభ చూపిన 5 విద్యార్థులకు ప్రశంసా పత్రాలను బహుకరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, అధ్యాపకులు శ్రావణిని, ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులను అభినందించారు.

## వర్గీకరణ సాధనకు ఉద్యమాలను ఉధృతం చేస్తాం

**సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం 29 ఏళ్లుగా కొనసాగుతున్న పోరాటంలో భాగంగా వర్గీకరణ ఉద్యమాన్ని మరింత ఉధృతంచేస్తామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, ఎంఎస్‌పీ జిల్లా ఇంచార్జి మల్లిగారి యాదగిరిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ సూచన మేరకు వచ్చే నెల రోజులపాటు ఉద్యమ కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈనెల 15న సిద్దిపేటలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలతో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించి కమిటీలు వేస్తామన్నారు. ఈనెల 17 నుంచి మండల స్థాయిలో సదస్సులు ఏర్పాటు చేసి మండల కమిటీలను వేసి ఉద్యమ కార్యచరణ అమలుచేసి వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. పోరాటంలో మేధావులు, ఉద్యమ నాయకులు, యువజనలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ముంద్రాతి కృష్ణ, పెర్క పరశురాములు, రాజు, ప్రసాద్, మల్లేష్, పవన్, కళ్యాణ్, అంజనేయులు, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## మద్యం దుకాణంలో చోరీ

**హుస్నాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర వైన్‌షాప్‌లో మంగళవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైనట్లు ఎస్ఐ తోట మహేష్ తెలిపారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ అందిన ఫిర్యాదులో సమాచారం మేరకు వైన్‌షాపులో గల గల్ల పెట్టెలో ఉన్న నగదు రూ10వేలతో పాటు రూ 2వేల మద్యం దొంగిలించబడినట్లు వైన్స్ యాజమాన్యం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ధర్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. దుండగులు వెనకాల ఉన్న గుమ్మం నుండి లోపలికి చొరబడి సిసి కెమోరాలోని డివిఆర్‌లో రికార్డు కాకుండా పక్కాగా చోరికి పాల్పడినట్లు తెలుస్తోందన్నారు.





చోరికి గురైన వైన్‌షాప్

